రామలక్ష్మి భర్తదగ్గర కెళ్ళిందని.

మా అమ్మ రాసిన ఉత్తరాన్ని చూసినేను చాల ఆనందపడిపోయాను. గుండెలనిండా గాలి పీల్చుకున్నాను. కాదామరి! అది నా ముద్దుల చెల్లెలు. మేమిద్దరమూ ఒకేలా వుండటమే గాక, మావి ఒకే భావాలు. ఒకే రకం అభిరుచులూను!




దానికి టీచరు ట్రయినింగు అయీ అవగానే మా వూళ్ళోనే ఉద్యోగం వేయించాను. ఏడాది తిరిగేసరికల్లా బంగారం లాంటి కుర్రాడు రాఘవులుతో పెళ్ళి జరిపించాను. అదిగో. పెళ్ళి జరిగి సంసారం పెట్టినప్పట్నుంచి నాకు మనోవేదన ప్రారంభమైంది. అప్పట్నుంచీ దాని జీవిత విధానమంతా మారిపోయింది. ఇంటిల్లపాదికీ దాని నడవడిక గుండె పోటులా తయారయింది.

అంతవరకెప్పుడూ లేనిది రామలక్ష్మి పరమభక్తురాలై పోయింది మామూలుగా దేవుణ్ని పూజించుకుంటే ఏ బాధా ఎవరికీ వుండేదికాదు. ఈ భక్తి పేరుతో పిచ్చి చేష్టలు చేయటం మొదలెట్టింది! దాని సంసార జీవితం మూలన పడడమే గాకుండా కట్టుకున్న ఆ రాఘవులు కాసా విసిగి వేసారిపోయాడు. కన్న వాళ్ళం కనుక మాకు తప్పదు కనుక నెత్తీ నోరూ బాదుకుని దాన్ని అన్నం తినమని, సరిగా ఉద్యోగాని కెళ్ళమని, అందరితో నవ్వుతూ మాట్లాడమని బ్రతిమాలుతుండేవాళ్ళం. మరి ఆ మొగుడికి ఇవన్నీ ఎలా నచ్చుతాయి? ఎంతసేపూ ఉపవాసాలు. స్నానాలు. జపాలూ, ఎవరితోనూ మాటాడకపోవటం. కటికనేలమీద పడుకోవ

# బాగున్నది

ఎవరేమని తిడుతున్నా
ఈ వేషం బాగున్నది.
ఎంతగ దిగబడుతున్నా
ఈ దేశం బాగున్నది.

కాళ్ళు రెండు విరిగిపోయి
కదలని గతిలోవున్నా
ముందుకు సాగండి అనే
సందేశం బాగున్నది.

అదుగో ఆకాశవాణి
అందించే తేనెపాట.
ఇంకెందుకు దిగులయ్యా
ఈ మాసం బాగున్నది.

ఒక్క దండచాలు గద్దె
నెక్కిన మెడ వంచుటకై.
ఎవరో అంటే విన్నా
ఈ మోసం బాగున్నది.

ఏలినవా రన్నారట
ఎక్కువగా తినవద్దని.
ఇంతకొంచెమే అయినా
ఈ గ్రాసం బాగున్నది.

నిన్న నిన్న — రేపు రేపు
నేటిపెనే అసలు చూపు.
అందిందల్లా స్వాహా
అవకాశం బాగున్నది.

ఓయి సినారే ఎందుకు
ఉద్వేగం నీకు? సరే.
మంటల్లో చిక్కుకున్న
మధుమాసం బాగున్నది.

— డాక్టర్ సి. నారాయణరెడ్డి

టమూ ఇవన్నీ ... గతంలో ఏ మహా పతివ్రత కూడా చేసి వుండగనే నా నమ్మకం చివరికి దాన్ని కన్నతల్లి కి. ఎంతో ప్రేమగా చూసుకునే తోడబుట్టిన నాకూ కూడా అదంటే అసహ్యం వేయసాగింది.

ఆ మొగుడుకాసా ఓ శుభ ముహూర్తాన మామీద విరుచుకుపడి "మీ అమ్మాయికి పిచ్చి - నెనేలుకోను - మోసంచేసి నాకు పెళ్ళి చేశారు" అని చెప్పి చక్కాపోయాడు. మనోవేదనతో మా అమ్మ మంచ మెక్కింది. గుండెపోటుతో నేనీ మందులు వాడసాగాను. పోనీ అప్పుడయినా ఆ అమ్మడు ఆ పూజా పునస్కారాలు మాని మమ్మల్ని కాస్తయినా పట్టించుకో లేదు. ఇక నేను ఆ వూళ్ళో ఉండలేక మరో వూరు ట్రాన్స్‌ఫర్ చేయించేసు కున్నాను.

అలా సంవత్సరం గడిచాక అమ్మ దగ్గర్నుంచి 'రామలక్ష్మి భర్త దగ్గర కెళ్ళిం దనే. శుభవార్త వచ్చింది. ఇంతవరకు అమ్మ దగ్గర్నుంచి బాధాపూరితమైన వుత్త రాలే తప్ప ఇలాంటి శుభవార్త రాలేదు. సరే రామలక్ష్మి భర్త దగ్గరకు ఏ కారణాన వెళ్ళిందో ఎలా తన పూజాపునస్కారాలను మానుకుందో నాకు అగమ్యమైన విషయం కనుక ఒకసారివూరికి వెళ్దామనుకున్నాను. ఈ లోగా మా అక్క దగ్గర్నుంచి ఉత్తర మొచ్చింది. విషయం తెలిసి నేను ఆశ్చర్యపోయాను. ఏం లేదు రాఘవులు మరో అమ్మాయితో ఉన్నాడు. ఇక రామలక్ష్మి సంసారం చట్టుబండలయిం దని అక్క అమ్మకు ఉత్తరం రాసిందట. ఆ ఉత్తరాన్ని చూసుకున్న రామలక్ష్మి ఓ నెల రోజులు సెలవు పెట్టేసి మొగుడు దగ్గరకు చక్కాబోయింది! పోవటమే కాదు మొగుడు దగ్గరే వుండి ఆ వూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకుందట.

కానీ రామలక్ష్మికి ఇంకా అసలు విషయం తెలీనే తెలీదట. నిజంగా రాఘవులుకి ఏ అమ్మాయితో సంబంధంలేదట. మా అక్కా, బావ, రాఘవులూ కలిసి ఈ నాటక మాడారట! దాంతో రామలక్ష్మి అదిరిపోయింది. కాపరానికొచ్చాక రాఘవులు చాలా రోజులు ఇంటికి ఆలస్యంగా రావటం. రామలక్ష్మితో పెడసరంగా వుండటం సాగించాడు.

మొత్తంమీద రామలక్ష్మి పూర్తిగా పూజా పునస్కారాలు మానేసి బుదిగా వుంటూ మొగుణ్ని ముద్దుగా చూసుకోసాగింది. రామలక్ష్మి తిక్క ఈ విధంగా కుదిరినందుకు ఇంట్లోను దాని స్నేహితులు ఆనంద పడనివారు లేరు!